

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 185 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 01, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కవిత లేఖపై.. కసాయి కూతలు

మహిళలు రాజకీయంలో నిలదొక్కుకోవడం చాలా కష్టం

విచ్చినం కానీ పార్టీలు ఏవి....గొడవలు లేని కుటుంబం ఏది..

ఎమ్మెల్సీ కవిత లేఖపై కుస్తీ పోటీలు పడుతున్న బిజెపి ....కాంగ్రెస్.... పార్టీలు

కవిత లేఖను ఎవరి సక్కిన వాళ్ళు రాజకీయపబ్బానికి వాడుకుంటున్నారు

ఏ నాయకుడు నిజాయితీగా.... సొక్కంగా.... రాజకీయాల్లో కొనసాగుతున్నారో చెప్పాలి

నేటి రాజకీయాల్లో అవకాశం దొరికితే ఆస్తులు సంపాదించడం తప్ప చేసేదేముంది

మహిళలను గౌరవించలేని దుస్థితికి రాజకీయ పార్టీలు దిగజారిపోతున్నాయి.

ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న నేతలు గతంలో పలు పార్టీలలో జంపింగ్లు కొట్టినోల్లె

రాజకీయం అంటే కుసుండి సంపాదించుడేగా.!

కెసిఆర్ ఒక్కడు దేశ స్థాయి నాయకులను ముచ్చెమటలు పట్టించాడు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మహిళలను గౌరవించాలంటే క్రమశిక్షణతో కూడిన రాజకీయాల అవసరమని డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కే.చంద్రశేఖర్ రావు కుమార్తె ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాతీయ జాగృతి అధ్యక్షురాలుగా కొనసాగుతూ తను ఎదుర్కొన్న ఇబ్బందులు తనకు సంభవించిన పలు రకాల అవమానాల దృష్ట్యా ఎన్నో మానసిక స్థితులను తన మనోభావాలను క్రోడీకరిస్తూ తన తండ్రియైన కెసిఆర్ కు లేఖ రాసింది దానిని ఆసరాగా చేసుకుని వివిధ పార్టీలు ఒకటే రాద్ధాంతం చేస్తూ పుటకో పార్టీ విమర్శలు గుప్పిస్తూ వాళ్ల వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం వాళ్ల వ్యక్తిగత రాజకీయ స్వార్థాల కోసం ఎవరి సక్కిన వాళ్ళు మాట్లాడుతూనే ఉన్నారన్నారు. వాళ్ల నాయినకు రాసుకున్న లేఖను ప్రస్తావిస్తూ వివిధ పార్టీల రాజకీయ నాయకుల బోడి పెత్తనం ఏందో అర్థం కావడం లేదంటూ తెలంగాణ జాగృతి,జాతీయ జాగృతి కార్యవర్గ సభ్యులు, విద్యార్థి విభాగ నేతలు సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రధాన పత్రికల్లో సోషల్ మీడియాలో అక్రమ రాతలు కుట్రపూరిత కూతలు కూయిస్తూనే మహిళ ఎమ్మెల్సీ నేతపై వివిధ పార్టీల రాజకీయ నాయకులు అక్కాసు వెళ్లగకుతుండడం నేటి రాజకీయాల్లో మహిళలను ఏమాత్రం గౌరవించని విధానం అన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు వ్యాపారాలు చేస్తూ ఆస్తులు సంపాదించుకుంటున్న తరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాల కాలంలో అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఎమ్మెల్సీ కవిత ఒకేలా ఉన్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న బిజెపి, కాంగ్రెస్ నేతలు మహిళా నేతపట్ల స్పందిస్తున్న తీరు ఇదేనా అని నిలదీశారు. ఢిల్లీ రాజకీయాలను ప్రభావితం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం

భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ

6



## ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికికట్టుబడి ఉన్నాం

2

ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

2



## మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

అందాల కిరీటం దక్కించుకున్న థాయి యువతి

**హైదరాబాద్,మే31(జై భీమ్ న్యూస్):**

72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పాలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.



# ఇసుక తవ్వకాలు ఇరగదీస్తున్నారు

ప్రభుత్వ కనసందల్లో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందా. !

నిబంధనలు వ్యతిరేకిస్తున్న క్వారీ యజమానులు.?

పోలీస్ అధికారులారా అక్రమ ఇసుక రవాణాదారులను రోడ్డుపైకి లాక్కొచ్చి థర్డ్ డిగ్రీ ఎక్కించగలరా!

సామాన్యుల పైకి లేచిన పోలీస్ కర్రలు క్వారీ యజమానుల మీదికి లేస్తాయా!.

భయం భయంలో భిక్కు బిక్కుమంటూ బతుకుతున్న సామాన్యుల పరిస్థితి ఏంది

సమీప గ్రామాల ప్రజలు ఇక్కట్లు? .. చోద్యం చూస్తున్న అధికారులు?

మామూళ్ల మత్తులో అధికారులు,ప్రజాప్రతినిధులు?

బీటలు వారుతున్న గిరిజనుల నివాస గృహాలు?

పట్టించుకునే వారే కరువయ్యారు!

3



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# కవిత "లేఖ"పై "కసాయి" కూతలు

మొదటి పేజీ తరువాయి

ప్రత్యక్ష రాజకీయంగా ఎదుర్కోలేని శక్తులన్నీ ఏకమై ఏ రీతిగా ఓడగొట్టారో దేశ ప్రజలు చూశారన్నారు.లిక్కర్ కేసు అంటూఎమ్మెల్సీ కవితను ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను మోడీ ప్రభుత్వం ఏ రీతిగా కక్ష కట్టిందో దేశ ప్రజలు పరీక్షించారన్నారు.మొదట్లో కేసుపట్ల అందరూ నిజమేననుకొని పలు విధాలుగా నిందలు వేసినప్పటికీ ఇరువురు నేతలు జైలు జీవితాన్ని గడిపి బయటకు వచ్చాక కేసుకు సంబంధించి ఈడీ విచారణ కొనసాగుతుండగా అసలైన నిజాలు బలమైన నిజాలు వెలుగులోనికి వచ్చాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు అయ్యుండి ఏనాడు గర్వపడకుండా అంతర్గతంగా బహిర్గతంగా పలు విధాల జాతీయ స్థాయి కుట్రలను ఎదుర్కొంటూనే తన రాజకీయ జీవితాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించు కుందన్నారు.కుటుంబ సభ్యులందరూ మంత్రి పదవులు అనుభవించిన బయట నాయకులు మంత్రి పదవులు అనుభవించినప్పటికిని ఇతర నాయకుల ప్రభావం ప్రభుత్వంపై పైపెచ్చుగా ఉన్నప్పటికిని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక సాధారణ మహిళ నేతగానే ముందుకు సాధారన్నారు.తన మనసులోని బాధను తాను అనుభవించిన అవమానాలను, పార్టీకి జరిగిన అన్యాయాన్ని తన తండ్రితో వ్యక్తిగతంగా పంచుకునే హక్కు కలిగిన ఎమ్మెల్సీ కవిత నేరుగా తన తండ్రికి లేఖ రాశారన్నారు.అందులో కూడా పార్టీ విధానాలను విమర్శిస్తూ తన తండ్రి ఏవైతే చేయవలసి ఉండెనో వాటన్నిటిని చేస్తే బాగుండునని ప్రస్తావించి తన ధైర్యాన్ని ప్రదర్శించారన్నారు.గతంలో మహిళా రాజకీయ నేతలతో వాగ్వివాదానికి దిగిన ప్రధాన రాజకీయ నేతలు చాలామంది కలరన్నారు.ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్న ముఖ్య నేతలు 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదు గాని కవిత లేఖపై కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతుందంటూ బిజెపి మాట్లాడుతుండడం చూడ్డానికి అసహ్యంగా ఉందన్నారు.తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తామని బహిరంగంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం బీసీ నేతలను బిజెపి అధ్యక్షులుగా నియమించడానికి ఎందుకు వెనుకాడుతున్నారో చెప్పాలన్నారు. అధ్యక్ష పోటీ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముందు వరుసలో ఉన్నందునే తనపై తీవ్రమైన అసత్య ప్రచారాలు కొనసాగిస్తూ ప్రత్యక్షంగా రాజకీయ కోణంలో ఎదుర్కోలేని నేతలందరూ మీడియా రూపంలో దాడులు చెలరేగిస్తున్నారన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ బిజెపి అధ్యక్ష పదవి నుండి అకారణంగా ఎందుకు తొలగించారో తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీకి ఇప్పటివరకు అంత చిక్కడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో మంత్రులుగా కొనసాగుతున్న నేతలందరూ ప్రజల పట్ల ఏ విధమైన వ్యవహార శైలిని కొనసాగిస్తున్నారో తెలంగాణ మూడున్నర కోట్ల ప్రజలు అతి దగ్గరగా పరీక్షిస్తున్నారన్నారు.బక్కపలుసని నాయకుడు కెసిఆర్ కేంద్రంలోని ముఖ్య నేతలందరినీ ముచ్చెమటలు పట్టించిన చరిత్ర కలిగిన రాజకీయాలను కొనసాగించారని ఒక రకంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ ను చూసి భయపడే స్థాయికి తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టలను పరిపాలన ప్రభావాలను కేసీఆర్ లాంటి నేత ప్రభావితం చేశారన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అసైన్డ్ భూములన్నీ ధరణి పేరు మీద కాంగ్రెస్ నేతలు పొట్టు పోట్టుగా కొనుగోలు చేస్తూ వందల వేల ఎకరాలను కొల్లగొడుతున్నారు.వకీల్ సాబ్ తో సోపతి పెట్టుకుంటే హైకోర్టులో సుప్రీంకోర్టులో ఎంతటి కేసులనైనా అలవోకగా తప్పించుకోవచ్చునని ఏకై లక్ష్యంతో ఎంపీ రఘునందన్ రావు తో కాంగ్రెస్ పార్టీ సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తుందన్నారు.కేటీఆర్ హరీష్ రావు సంతోష్ రావు మల్లారెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి ,సబితా ఇంద్రారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ కడియం శ్రీహరి ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రధాన నాయకులందరూ ఆయా శాఖల్లో మంత్రులుగా కొనసాగినప్పటికిని కేసీఆర్ మాట జవదాటకుండా కెసిఆర్ రాజకీయ పరిపక్వతను విభేదించకుండా అంతర్గతంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ రాజకీయంగా కేసీఆర్ మాటకు కట్టుబడి ఉన్నారన్నారు.నేడు బిజెపి పార్టీలో ఎవ్వరేం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కావడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో నైతే సీఎం మినహాయిస్తే ఉత్తంకుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు ఉన్నం ప్రభాకర్ లు తప్ప ఎవరు ఏం పాలన చేస్తున్నారు ఎవరు ఏం మాట్లాడుతున్నారో నాయకులకే సరిగా అర్థం కావడం లేదన్నారు.పైగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రభావం ఎలాంటి పరిస్థితులను ప్రభావితం చేస్తుందో ప్రజలు మెల్లమెల్లగా అర్థం చేసుకుంటున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనైతే మాట్లాడడానికే వీలు లేకుండా పోతుందన్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగినంత కాలం తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ అనుభవాలను పాటించారన్నారు.ఇలా రాజకీయ శక్తులుగా ఎదిగిన ప్రతి నాయకుడు రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టే క్రమంలో రాజకీయ విలువలను దిగజారుస్తూ ప్రజాసేవలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూటమిపాలనలో ప్రజల ఆస్తులను ప్రజా సొమ్మును కుల్లబొడుస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ సభ్యుల వ్యాపారాల కోసం ఆరటపడుతున్న నాయకులు ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టిస్తూ ప్రజాసేవను కొనసాగిస్తున్నామంటూ వ్యక్తిగత స్వార్థాలను పెంచి పోషించుకుంటున్నారన్నారు.అసలైతే 2014లో నాటి టిఆర్ఎస్ పార్టీ అప్పటి ఢిల్లీ పెద్దలైన సోనియాగాంధీని కుటుంబ సమేతంగా కలిసినప్పుడు కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ పార్టీని విలీనం గనుక చేసినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో వేరే ప్రభుత్వం ఉండేదా అని సూటిగా తెలిపారు.ఒకే ఇంట్లో వివిధ నాయకులు వివిధ పార్టీలు మారితే తప్పేంటో రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వ సహజం సర్వసాధారణమని భావించని నాయకులు తెలుసుకోవాలన్నారు.ఎమ్మెల్సీ కవిత లేఖపై కుస్తీ పోటీలు పడుతూ స్పందిస్తున్న నాయకులను చూస్తుంటే కేవలం ఒక మహిళ నేతకు ఇంతగా భయపడిపోతున్నారని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.కొంతమంది నాయకులు ఎమ్మెల్సీ కవిత లేఖను అడ్డం పెట్టుకొని కేటీఆర్ పై తన తండ్రియైన కేసీఆర్ పై,హరీష్ రావు పై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం కోసం ఉవీళ్లాడుతున్నారన్నారు.ఒక మహిళ ఎమ్మెల్సీ నేతను అక్రమంగా కేసులో ఇరికించడమే కాకుండా తన ఎదుగుదలను ఓర్వలేకే జైలు పాలు చేశారన్నారు.మిగతా మహిళ నేతలు ఇటు రాజకీయాలతో పాటు అటు వ్యాపారాలను చేసుకుంటూ ఆస్తులు పోగు చేసుకుంటుండగా ఎమ్మెల్సీ కవితను మాత్రం కావాలనే లిక్కర్ కేసులో ఇరికించి తన వ్యక్తిగత కీర్తి ప్రతిష్టలను పూర్తిగా హతమార్చారన్నారు.ఎవరు ఏ పార్టీలో కైనా వెళ్లే స్వేచ్ఛ ప్రస్తుత రాజకీయ పార్టీలు కల్పిస్తున్నప్పుడు ఒక్క కవిత రాజకీయ మార్పుపై మిగతా రాజకీయ నేతలు వివిధ పార్టీలు ఎందుకు ఇంత గింజుకుంటున్నారన్నారు.పైసలిస్తే ఆడ మగ తేడా లేకుండా ఏమైనా వాగుతారా అంటూ జాగృతి విద్యార్థి విభాగం తీవ్రంగా హెచ్చరిస్తుందన్నారు.ఎవరి కుటుంబాల్లో గొడవలు లేవు చెప్పండంటూ వాళ్ళ అభిమాన అక్కపై అపారమైన అభిమానాన్ని తెలుపుతున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల్లో క్షీణించిపోతున్న మానవతా విలువలను చూసి 'మహిళా నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు.సాటి మహిళా నేత పట్ల ఇంతటి కక్ష సాధింపు చర్యలను ప్రదర్శిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్షం ఎల్లో మీడియా సోషల్ మీడియాలను ఏమనాలో తెలుగు రాష్ట్రాల ప్రజలే తేల్చాలన్నారు. ఏ రాజకీయ పార్టీకైనా గడ్డు కాలం అనేది ఒకటి తప్పకుండా ఉంటుందని దానిని ప్రభుత్వాల్లో కొనసాగుతున్న పార్టీలు అలుసుగా అవమానంగా అస్సలు చూడద్దని సూచించారు.మనది కాని సమయంలో మౌనంగా ఉంటూ మనదైన సమయంలో కూడా అదే మౌనత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు వీలైనంత అందుబాటులో ఉండి సేవలు చేయగలిగిన నాయకులు చరిత్రలో లిఖించబడిన అక్షరాలతో రాయబడి మిగిలిపోగలరన్నారు.ఎమ్మెల్సీ కవిత లేఖపై విమర్శలు గుప్పించడంలో ప్రధాన మీడియా సోషల్ మీడియాలో ఒకటే పండుగ చేసుకుంటున్నాయన్నారు.ఒక మహిళ నేత ఇంతటి గడ్డు పరిస్థితులను తట్టుకొని నిలబడగలుగుతుందంటే మామూలు విషయం కాదన్నారు.తెలుగు రాష్ట్రాల పాలనలు ఎటు పోతుందో ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారన్నారు.ప్రస్తుత రాజకీయాల్లో గౌరవ మర్యాదలే కాకుండా హుందాతనాలు కూడా పూర్తిగా తగ్గిపోతున్నాయన్నారు.ఎమ్మెల్సీ కవిత రాజకీయ జీవితాన్ని అన్ని పార్టీల నాయకులు వ్యక్తిగత రాజకీయ అభివృద్ధి వ్యక్తిగత పలుకుబడి కోసం పరిపరి విధాలుగా ఉపయోగించుకుంటూ ఉండడం చూస్తుంటే మహిళా నేతయైన ఎమ్మెల్సీ కవిత గొప్పతనాన్ని పెద్దపెద్ద నాయకులు ఫ్రీగా ప్రచారాలు చేస్తున్నారన్నారు.పది సంవత్సరాల పదవి కాలంలో ఎమ్మెల్సీ కవిత ఇంత పెద్ద గుర్తింపును ఎప్పుడు పొంది ఉండలేరన్నారు.కేంద్ర మంత్రులు దేశ స్థాయి రాజకీయ నాయకులు ఎమ్మెల్సీ కవిత లేఖపై దృష్టి సారించి ప్రచారాలకు వాడుకుంటున్నారంటే ఎమ్మెల్సీ కవిత పలుకుబడి ఎంతటి బలమైనదో తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనించాలన్నారు. ఎమ్మెల్సీ కవిత లేఖ లీకు అంటూ మొదలైన దుష్ప్రచారం ఎవరు ఎన్ని రకాలుగా వాడుకున్నా తన రాజకీయ జీవితాన్ని పరీక్షించుకోవడంలో చివరకు ఒంటరి పోరాటానికైనా సిద్ధమైన మహిళగా ఎమ్మెల్సీ కవిత ధైర్యాన్ని చూస్తుంటే ఏదో ఒక రోజు కచ్చితంగా అత్యున్నత స్థాయి రాజకీయాలను ప్రభావితం చేయగల మహిళా రాజకీయ నాయకురాలుగా ఎదిగే సత్తా ఓపిక సహనం పరిజ్ఞానం రాజకీయ చతురత సంపూర్ణంగా ప్రదర్శించగలరని ఆశిస్తూ అన్నిటికీ మించి తన తండ్రి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని జాతీయ జాగృతి శ్రేణులు గర్వపడుతున్నారన్నారు.అధికారంలో ఉన్న పార్టీ ఎట్లాగు బల ప్రదర్శనలను కొనసాగించడంలో గొప్పతనం ఏమీ లేదు గాని ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పార్టీలను నాయకులను ఘాటుగా ఎదుర్కోవడం దీటుగా ప్రశ్నించడం సరి సమానంగా ప్రజలను ప్రభావితం చేయడం ఒకింత ఆసక్తికరమైన రాజకీయాలు తెలుగు రాష్ట్రాల్లో రేకెత్తించబడుతున్నాయన్నారు.ఇకనైనా ఎమ్మెల్సీ కవిత లేఖపై కక్ష సాధింపు మాటలు కుట్ర సాధింపు రాతలు ఆపాలని సూచించారు.తెలంగాణలో ఎమ్మెల్సీ కవితకు ఆంధ్రప్రదేశ్లో వైఎస్ షర్మిలకు ఏదో ఒక రోజు తప్పకుండా రాజకీయ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

## పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి

## కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి

## తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,మే 31(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తాడి చెట్టు నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**జై భీమ్ న్యూస్ (పర్వతగిరి)**



పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామం తాడి చెట్టు నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి జమలాపురం గ్రామంలో దుడ్డ సంపత్ అను గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద జారిపడి తీవ్రంగా గాయపడి అతని కాలు నడుము విరగడం జరిగింది బాధితి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా జమాలపురం గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేశం గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకట్ రాజ్ గౌడ్ మరియు కారింగుల అరవింద్ గౌడ్ ,దుడ్డ నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికికట్టుబడి ఉన్నాం

## ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి

**భద్రాచలం,మే31(జై భీమ్ న్యూస్):**

ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టు-కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు- కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,మే31(జై భీమ్ న్యూస్):**

ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటు-న్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటిసులు జారీ చేసినట్లు- పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.

# బెట్టింగ్ ముఠా అరెస్ట్

**కర్నూలు,మే31(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లాలోని ఆదోనీలో క్రికెట్ బెట్టింగ్ ముఠా యథేచ్ఛగా బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. బెట్టింగ్లో డబ్బులు కోల్పోవడంతో యువత ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ ముఠాపై పోలీసులకు ఫిర్యాదులు అందండతో దీనిపై దృష్టి సారించారు. శనివారం పలువురిని ఆదోనీ పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోనీలో బెట్టింగ్కు పాల్పడుతున్నట్లు- సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో బెట్టింగ్కు పాల్పడుతున్న అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేశారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమక్షంలో మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. బెట్టింగ్ వల్ల నిర్వాహకులకు మాత్రమే లాభం ఉంటు-ందని సామాన్యులు మోసపోతున్నారని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ యాప్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రికెట్ బుకీలు డబ్బు ఆశ చూపి యువతను క్రికెట్ బెట్టింగ్కు ప్రోత్సహించినా..బెట్టింగ్కి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

# సంపాదకీయం

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏల్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా ముమ్మందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# ఇసుక తవ్వకాలు ఇరగదీస్తున్నారు

**ప్రభుత్వ కనసందల్లో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందా. !**
**నిబంధనలు వ్యతిరేకిస్తున్న క్వారీ యజమానులు.?**
**పోలీస్ అధికారులారా అక్రమ ఇసుక రవాణాదారులను రోడ్డుపైకి లాక్కొచ్చి థర్డ్ డిగ్రీ ఎక్కించగలరా!**
**సామాన్యుల పైకి లేచిన పోలీస్ కర్రలు క్వారీ యజమానుల మీదికి లేస్తాయా!.**
**భయం భయంలో భిక్కు బిక్కుమంటూ బతుకుతున్న సామాన్యుల పరిస్థితి ఏంది**
**సమీప గ్రామాల ప్రజలు ఇక్కట్లు?**
**చోద్యం చూస్తున్న అధికారులు?**
**మామూళ్ల మత్తులో అధికారులు,ప్రజాప్రతినిధులు?**
**బీటలు వారుతున్న గిరిజనుల నివాస గృహాలు?**
**పట్టించుకునే వారే కరువయ్యారు!**

జై భీమ్ న్యూస్(విశాఖపట్నం)

సామాన్య యువకులను నడిరోడ్లపై చితకబాదే పోలీస్ అధికారులు అక్రమంగా తవ్వకాలు కొనసాగిస్తున్న క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలంటే గజగజ వణుకుతున్నారని ఆంధ్రప్రదేశ్ వల్లూరు జిల్లా హుకుంపేటలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలుప్రత్యక్షంగా వెల్లడిస్తున్నాయి.ప్రభుత్వ అధికారిక నాయకుల కనపందల్లో పోలీసు అధికారులే దగ్గరుండి అక్రమ ఇసుక తవ్వకాలను అక్రమ ఇసుక రవాణా దంధను కొనసాగించుకునే విధంగా బలాన్ని చేకూరుస్తున్నారు.బాంబుల శబ్దంతో మారుమోగుతున్న హుకుంపేట క్వారీ బోందల నుండి వెలువడే కఠోర శబ్దాలు ప్రజల జీవితాలను ఇబ్బందుల పాలు చేస్తున్నాయి.ఈ ధ్వనులు ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో జరుగుతున్న బాంబుపేలుళ్లు కావు. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం కోట్న పల్లిలో జరిగిన క్వారీ పేలుళ్లవి. ఎప్పుడో ఓసారి కూడా కాదు. క్వారీ కోసం బాంబు పేలుళ్లు నిత్యకృత్యమవడంతో గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని వాపోతున్నారు. కొట్నాపల్లిలో నిబంధనలను పాటించకుండా వారి నిర్వహిస్తూ సమీప గ్రామాల గిరిజన ప్రజలకు నిత్యం నరకం చూపిస్తున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం. ఆ దేవుడు చేసిన పాపమో, లేక గిరిజనుల శాపమో కానీ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అక్రమార్కులు తమ జేబులు నింపుకునేందుకు గిరిజన ప్రాంతాలను ఎన్నుకొని క్వారీలు నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమించి కోట్లాది రూపాయలు కాజేస్తున్నారు. వీరి వల్ల అమాయక గిరిజనుల ఇల్లు శిధిల వాస్తుకు చేరే పరిస్థితి నెలకొన్న ఇల్లు బీటలు వాడుతున్న పట్టించుకునే వాడే కరువయ్యాడు.అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో క్వారీలు. పరిసర గ్రామస్థులను హడలెత్తిస్తున్నాయి.30 ఏళ్లుగా క్వారీలు నడుస్తున్నా.గతంలో పెద్దమొత్తంలో తవ్వేందుకు కంప్రెషర్ జాకీ విధానంలో రాయిని పగులగొట్టేవారు. కానీ ఎన్ హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణాని గురించి ఏర్పాటు చేసిన కోట్నపల్లి వద్ద తాత్కాలిక క్వారీ లో ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కొత్త విధానం తో బోర్ బ్లాస్టింగ్ విధానంలో పేలుళ్లు చేపట్టడం ప్రమాదకరంగా మారుతోంది. భారీ ఎత్తున పేలుళ్లు చేపడుతున్నారు. క్వారీ పరిసరాల్లోని రెండు కిలోమీటర్ల దగ్గరలో ఉన్న గ్రామలో మేర భూమి దద్దరిల్లిపోతోంది. రాళ్లు పడి ఇళ్లు దెబ్బతింటున్నాయి. రేకులు, గోడలు పగులుతున్నాయి. పంటలు సైతం నష్టపోతున్నామని రైతుల వాపోతున్నారు.రాళ్లు మీద పడటంతో గ్రామస్థులు గాయపడిన సందర్భాలున్నాయి. తరచూ ఇళ్లు మరమ్మతులు చేసుకోలేక గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటు క్వారీలో పని చేసే కార్మికుల రక్షణకు సైతం యజమాన్యం చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు అంటున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖల పర్యవేక్షణ కరవవడంతో పేలుళ్లు యథేచ్ఛగా జరుగుతున్నాయనే అభిప్రాయాలు ఇంత జరుగుతున్నా అధికారుల నిర్లక్ష్యం ఎందుకోననిపరిసర ప్రాంత ప్రజల్లో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు మామూళ్ల మత్తులో పడి, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా బాధితులు గోడు వెలిబుచ్చుతున్న కొంతమంది పాత్రికేయులు ఆమ్యామ్యాలకు లోనై అక్రమార్కులకు సహకరిస్తూ తామే వీరులము దీరులము సూరూలము అనే ధోరణిలో ఉంటూ ప్రజా సమస్యలను పత్రికల్లో ప్రచురించేందుకు సైతం వెనకాడుతున్నారనేఆరోపణలు లేకపోలేదు. ఈ క్వారీ పేలుళ్లతో తీవ్రంగా నష్టపోతున్నామని. ప్రాణాలు సైతం పోతున్నాయని అధికారులు ఇప్పటికైనా స్పందించి సమీప గ్రామాలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## కోరలు చాస్తోన్న కోవిడ్

**న్యూఢిల్లీ,మే31(జై భీమ్ న్యూస్):**

దేశంలో మరోసారి కరోనా మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. నిన్నామొన్నటి దాకా స్తబ్ధతగా ఉన్న కోవిడ్ తాజాగా మళ్లీ పడగ విప్పుతోంది. అనేక రాష్ట్రాల్లో మృత్యు ఘంటికలు మోగిస్తోంది. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 22 మంది చనిపోగా.. దేశ రాజధాని ఢిల్లీలో కోవిడ్ మృతుల సంఖ్య 3కి చేరింది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 2, 700 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ప్రస్తుతం కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో తీవ్ర నష్టం జరగడంతో వైద్య శాఖ అప్రమత్తమై.. జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను అలర్ట్ చేసింది. గత వారం నుంచి ఒక్కసారిగా అమాంతంగా వెయ్యి కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం కేరళలో 1,147 కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424 కేసులు, ఢిల్లీలో 294 కేసులు, గుజరాత్‌లో 223 కేసులు, కర్ణాటక, తమిళనాడులో 148 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 116 కేసులు నమోదయ్యాయి. కేరళలోనే ఎక్కువ ఇన్ఫెక్షన్లు ఉన్నట్లు- ఆరోగ్య మరియు కుటు-ంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా డేటాలో పేర్కొంది. ఇప్పటిదాకా ప్రశాంతంగా కరోనా.. మే 25 నుంచి బాగా ఎక్కువగా ప్రభావం చూపిస్తోందని తెలిపింది. వారంలోనే 5 రెట్లు- పెరిగిపోయాయని చెప్పింది. గత 24 గంటల్లో దేశ వ్యాప్తంగా ఏడు మరణాలు నమోదైనట్లు- ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22 మంది చనిపోయినట్లు- వెల్లడించింది. గత 24 గంటల్లో మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించగా.. గుజరాత్, కర్ణాటక, పంజాబ్ మరియు తమిళనాడులో ఒక్కొక్కటి చొప్పున మరణాలు సంభవించాయి. ఇక ఢిల్లీలో తాజాగా కోవిడ్‌తో ఇద్దరు చనిపోయారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కరోనాతో చనిపోయిన సంఖ్య ఢిల్లీలో 3కు చేరింది. పేగు సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళ, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న 71 ఏళ్ల వృద్ధుడు ఢిల్లీలో చనిపోయినట్లు- అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే కోవిడ్ ప్రభావం తక్కువగానే ఉందని.. పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కేరళలో ఎక్కువగా పరీక్షలు నిర్వహించడం వల్లే అత్యధిక కేసులు నమోదవుతున్నాయని పేర్కొంది. ప్రస్తుతం లక్షణాలు సాధారణ ఫ్లూ లక్షణాలతో సమానంగా ఉన్నాయని.. కొన్ని లక్షణాల్లో జ్వరం, ముక్కు కారటం, గొంతు నొప్పి, తలనొప్పి, అలసట ఉన్నాయని చెప్పింది. ఇక కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అనేక రాష్ట్రాలు ఆసుపత్రులకు పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, పరీక్షా కిట్లు- మరియు వ్యాక్సిన్ల లభ్యతను కొనసాగించాలని ఆదేశించింది. వృద్ధులు, ఇతర వ్యాధులు ఉన్నవారు రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మాస్కులు ధరించాలని సూచించింది.

## 4న సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**హైదరాబాద్,మే31(జై భీమ్ న్యూస్) :**

సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు- మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## కవిత తాటాకు చప్పళ్లకు బీజేపీ భయపడదు

**ఎంపి రఘునందన్ రావు**

**సిద్దిపేట,మే31(జై భీమ్ న్యూస్):**

ఎమ్మెల్సీ కవిత తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీజేపీపై కవిత చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సామాజిక తెలంగాణ అని చెల్లెలు కవిత కొత్త నినాదం ఎత్తుకున్నదంటూ ఎద్దేవా చేశారు. 2014లో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మాత్రమే మంత్రి పదవులిచ్చారని.. ఆనాడు మీ నాన్నను ఎందుకు బీసీలకు పదవులు ఇవ్వలేదని అడగలేదని ప్రశ్నించారు. ఆనాడు సామాజిక న్యాయం ఎటు పోయిందని నిలదీశారు. అయినా తాటాకు చప్పుళ్లకు.. ఉడుత ఊపులకు బీజేపీ పార్టీ భయపడదని తెలిపారు. మంత్రివర్గంలో మహిళలకు అవకాశ ఇవ్వక పోతే ఎందుకు అడగలేద్నారు. గజ్వేల్‌లో రాణి అహల్యా హోల్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీజేపీకి ఎనిమిది ఎంపీలు ఉంటే తెలంగాణ గురించి పార్లమెంట్‌లో ఒక్క అంశం గురించి మాట్లాడరని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తామని పేర్కొన్నారు. దీనిపై రఘునందన్ రావు స్పందించారు.

## గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటన

**అగ్నిమాపకశాఖ సత్వరం స్పందించింది**

**హైదరాబాద్,మే31(జై భీమ్ న్యూస్):**

గుల్జార్ హౌస్ బాధితుల ఆరోపణలపై అగ్నిమాపక శాఖ స్పందించింది. ఈ సందర్భంగా ఫైర్ డీఎఫ్ఓ వెంకన్న మాట్లాడుతూ.. మాకు ఫోన్ కాల్ వచ్చిన ఒకటిన్నర నిమిషంలో సంఘటన స్థలానికి చేరుకున్నాం.. ఫైర్ ఇంజన్లో పూర్తిస్థాయి అధునాతన పరికరాలు ఉన్నాయి.. ఫైర్ ఇంజన్లో 4,500 లీటర్ల నీరు ఎప్పటికి నిల్వ ఉంటు-ంది.. ముందు మంటలు ఆర్పేసిన తర్వాత లోపలికి వెళ్లి బాధితులని రెస్క్యూ చేశాం.. దట్టమైన పొగలు మంటలు వస్తుండటంతో వాటిని ఆర్పే ప్రయత్నం ముందుగా చేశాం.. భవనం పైనుంచి మరికొన్ని టీ-ంలు లోపలికి వెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. భవనం లోపలికి వెళ్ళేందుకు ఎక్కడ నుంచి అవకాశం లేకుండా పోయింది.. వెనుక నుంచి ముందు భాగం నుంచి గోడలను పగల కొట్టి ప్రజలు లోపలికి వెళ్లడం జరిగింది డీఎఫ్ఓ వెంకన్న అన్నారు. అయితే, బాధితులను కాపాడే ప్రయత్నం చేస్తూనే మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేశామని అగ్నిమాపక శాఖ డీఎఫ్ఓ వెంకన్న చెప్పుకొచ్చారు. మా ప్రాణాలను ప్రాణంగా పెట్టి గుల్జార్ హౌస్ లో రిస్క్యూ ఆపరేషన్ చేశాం.. గుల్జార్ హౌస్ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం మాకు బాదేసింది.. బాధితులను కాపాడేందుకే మేము నిత్యం ప్రయత్నం చేస్తాం.. మా శాఖ నుంచి ఎలాంటి నిర్లక్ష్యం ధోరణి అవలంబించ లేదు అని వెల్లడించారు.

## లైంగిక వేధింపులతో బాలిక ఆత్మహత్యాయత్నం

**పరామర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ**

**మచిలీపట్నం,మే31(జై భీమ్ న్యూస్):**

70 ఏళ్ల వృద్ధ ఉపాధ్యాయుడు ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. శారీరకంగా తనకు సహకరించాలంటూ ఆ ఉపాధ్యాయుడు బాలికపై ఒత్తిడి తెచ్చాడు. ఆయన వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాయత్నం చేసింది. తల్లిదండ్రులు సరైన సమయంలో గుర్తించటంతో.. ప్రాణాలతో బయటపడింది. ఇక, ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ రాయపాటి స్పందించారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి ఫోన్ చేసి పరామర్శించారు. బాధిత బాలికతో వీడియో కాల్లో మాట్లాడి ధైర్యం నింపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే తప్పని సరిగా శిక్షపడేలా చేస్తానని శైలజ రాయపాటి బాలిక కుటు-ంబానికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఇటువంటి దురాగతాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ కవాతు ఏసీపీ పరకాల



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఈ మేరకు పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఏ.ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి,ఇన్స్ స్పెక్టర్లు క్రాంతి కుమార్, సంతోష్, రంజిత్ తో పాటు ఎస్ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల నివారణపై వైద్య సిబ్బందితో సమీక్ష

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆధ్వర్యంలో వర్షాకాల వ్యాధుల నివారణ కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయడం కోసం ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ సూపర్వైజర్లు, మలేరియా నోడల్ పర్సన్స్, హెల్త్ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశము హనుమకొండ జిల్లా సమీక్ష మందిరం నందు నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య మాట్లాడుతూ దోమల పుట్టకుండా, కుట్టకుండా ఎలా చూసుకోవాలో మరి అదేవిధంగా దోమల ద్వారా వ్యాపించేటువంటి వ్యాధులు, ఈగల ద్వారా వచ్చే వ్యాధులు కలిగే వ్యాధులు పై ప్రజలకు అవగాహన చేయాలని తెలియజేశారు, గ్రామాలు, వార్డులో యందు లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి సమన్వయం చేసుకొని మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా అడిషనల్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ టి మదన్మోహన్ రావు, కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరెండెంట్ డాక్టర్ నరేష్ జిల్లాలోని మలేరియా నోడల్ పర్సన్స్, హెల్త్ సూపర్వైజర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మంటలార్పిన మడికొండ పోలీస్ సిబ్బంది

**పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎస్సీ కాలనీ నందు నివసిస్తున్న జన్ను అనసూర్య భర్త శామ్యూల్ అను ఆమె తన ఇంటిలో శనివారం దేవుడికి దీపం పెట్టుకుని ఇంట్లోనే ఉండగా ప్రమాదవశాత్తు పక్కన ఉన్న సామాన్లు అంటుకుని ఇల్లు దగ్ధం అవుతుండడం గమనించిన స్థానికులు మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కిషన్ ని సంప్రదించగా వెంటనే స్పందించి అతని సిబ్బందితో కలిసి సంఘటన స్థలంను చేరుకొని వృద్ధురాలిని ఇంటి నుండి బయటకు తీసుకుని వచ్చి మంటలను ఆర్పీ వేయడం జరిగింది. పోలీస్ వారు సకాలంలో స్పందించి మంటలను ఆర్పీ వేయడం వలన పెద్ద ప్రమాదం తప్పింది. ఇది చూసిన స్థానికులు ఇన్స్పెక్టర్ కిషన్ మరియు అతని సిబ్బందిని అభినందించారు.

## తిరుమలలో మళ్లీ వైకాపా కుట్రలు: లోకేశ్

**అమరావతి,మే31(జై భీమ్ న్యూస్):**

కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మళ్లీ వైకాపా కుట్రలు మొదలయ్యాయని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. నిన్న తిరుమల దర్శన కంపార్ట్మెంట్‌లో నిరసన వ్యక్తం చేసింది కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైకాపా నేత బద్దిలి అచ్చారావు అని తెలిపారు. పథకం ప్రకారం అతడితో వైకాపా పేటీ-ఎం బ్యాచ్ డ్రామా ఆడించి.. వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని వెల్లడించారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఫేక్.. రియల్ అంటూ ఘటనపై లోకేశ్ వీడియో విడుదల చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి






**జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు, రూ.లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని, లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వైవి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు నిరోధక అవగాహన సదస్సు







**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక అవగాహన కార్యక్రమాన్ని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ కోర్ట్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.శ్రీధర్, హనుమకొండ జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డా.మోహన్ సింగ్, డా. శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డా.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుంది అని తెలిపారు. పొగాకు వినియోగదారులలో అవగాహన కల్పించడం, దానిని మానేయడానికి తగిన కారణాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం, వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి యోగా, సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు. హనుమకొండ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరించారు. పొగాకు వాడకం గుండె, ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుంది, ధూమపానం గుండెపోటులకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంటుంది కనుక పొగాకుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరితో న్యాయమూర్తులు పొగాకు రహిత ప్రతిజ్ఞను చేపించడం జరిగింది.

## సలాం వరంగల్ పోలీస్ మహేందర్

**అత్యవసర సమయంలో అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో ఓ నెగిటివ్ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

సుబేదారి హనుమకొండలో అర్ధరాత్రి 11:30 గంటలకు వర్షం పడుతున్న సమయంలో మెడికవర్ హాస్పిటల్ హనుమకొండలో సువర్ణ అని పేషెంట్ కు ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఓ- నెగిటివ్ బ్లడ్ అవసరం ఉండగా బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున్న ఆపరేషన్ ఆర్ఐ శ్రీనివాస్ కి కాల్ చేయగానే వెంటనే స్పందించి, మన సిటీ గార్డ్ లో పనిచేస్తున్న తొర్రూరు గ్రామం పాలకుర్తి మండలం జనగాం జిల్లాకు చెందిన చిలువేరు కృష్ణమూర్తి - మల్లమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు ఏ.ఆర్ 2009 బ్యాచ్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్ కి సమాచారం ఇవ్వగానే, చిలువేరు మహేందర్ యాదవ్ వెంటనే స్పందించి ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో 17వ సారీ ఓ - నెగిటివ్ బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్నవారికి మానవత దృక్పథంతో ఆపరేషన్ ఆర్.ఐ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రమేష్ సిటీ గార్డ్ లో పనిచేస్తున్న రక్తదాతలను అనునిత్యం ప్రోత్సహిస్తున్నారు. వీరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా అర్ధరాత్రి సమయంలో కూడా రక్తదానం చేసిన చిలువేరు మహేందర్ యాదవ్ ను ఆపరేషన్ ఆర్ఐ శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రమేష్, సిటీ గార్డ్, పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.




## పాక్ రెండు తలల పాము

**దానితో చర్చలు అసాధ్యం: ఎంజె అక్బర్**

**డెన్మార్క్,మే31(జై భీమ్ న్యూస్): ౧**

పహల్గాం ఉగ్రదాడి అత్యంత పాశవికమని, యూరప్ చవిచూసిన కమ్యూనల్ టెర్రరిజం తరహా అనాగరిక చర్యని కేంద్ర మాజీ మంత్రి, అఖిల పక్ష ప్రతినిధి బృందం సభ్యుడు ఎంజే అక్బర్ అన్నారు. డెన్మార్క్ కోపెన్ హాగన్‌లో పర్యటిస్తున్న ఎంజే అక్బర్.. పాకిస్థాన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ దేశాన్ని విషపు నాగుతో పోల్చారు. పాక్ ప్రభుత్వానికి పాము వలే చీలిక నాలుక, రెండు తలలు ఉన్నాయని ఆగ్రహించారు. కోపెన్ హాగన్‌లో ఎన్ఐఆర్‌లతో అఖిలపక్ష ఎంపీల ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ ప్రతినిధి బృందానికి బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ సారథ్యం వహిస్తున్నారు. కాగా, ఈ సమావేశంలో ఎంజే అక్బర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 26న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రజలను కాల్చి చంపారని, ఇందుకు ప్రతిగా ఇస్లామాబాద్‌పై ఇండియా కఠిన చర్యలు తీసుకుందన్నారు. దీంతో న్యూఢిల్లీతో ఇస్లామాబాద్ చర్చల ప్రస్తావన చేస్తోందన్నారు.

# ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆయుష్మాన్ ఆరోగ్య మంత్రి నర్సంపేట నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమం పై అవగాహన కల్పించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అరుణ్ వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం, అలాగే పిల్లలను పొగాకు పరిశ్రమల ప్రభావం నుండి రక్షించడం మన సమాజానికి అత్యంత అవసరం. పొగాకు వాడకం వల్ల ప్రతి ఏడాదీ కోట్లాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఇది పూర్తిగా నివారించి మరణాలు లేకుండా చేయాలని తెలియజేశారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని నియంత్రించడంలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య నిపుణులు, ఉపాధ్యాయులు, ప్రతి పౌరుడు కలిసికట్టుగా పనిచేయాలి. ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత కూడా. పొగాకు వాడకం వాడేవాళ్లకే కాకుండా వారి కుటుంబాలకు కూడా హానికరం అని అన్నారు. దీనిని వాడడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ ఎటాక్, పక్షవాతము, జ్ఞాపకశక్తి లోపించడము, గర్భిణీ స్త్రీలలో గర్భస్రావాలు జరగడం, కడుపులోని బిడ్డ ఎదుగుదల లేకుండా పుట్టడం ,అంగవైకల్యంతో పుట్టడము, వైవాహిక జీవితానికి ఆటంకం ఏర్పడడం మొదలగు అనార్థాలకు ప్రధాన కారణము ఈ పొగాకును వినియోగించడమే అని, కాబట్టి దీనికి దూరంగా ఉండి ప్రజలంతా ఆరోగ్య సమాజానికి పునాదులు వేయాలని కోరినారు.పొగాకు లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, పల్లెదవ ఖానా డాక్టర్ భావన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రాణి, సరోజన, పందరి భాయ్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీవాణి, అరుణ, వసుందర, రాజమణి, అరుణ, రజిత, జామిన్ మల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు సరోజన, కోమల, రమ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాసంస్థలపై ఈడీ దాడి

రాజకీయ ప్రేరేపిత కన్నల్లి కృష్ణప్ప




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక సీనియర్ దళిత అంబేద్కర్ వాది గంగాధరయ్య స్థాపించిన, హెూంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర్ యాజమాన్యంలోని సిద్ధార్థ విద్యాసంస్థలపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడి చేయడం పై దళిత సంఘాల నాయకులు ఫ్రీడం పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం నగరంలోని ఫ్రీడమ్ పార్క్‌లో దళిత సంఘాల కూటమి నిర్వహించిన నిరసనలో ఎస్ఎస్‌డీ జాతీయ అధ్యక్షుడు ఎం. వెంకటస్వామి మాట్లాడుతూ, సిద్ధార్థ విద్యాసంస్థలకు అంతర్జాతీయ ఖ్యాతి ఉందని, దేశం గర్వించదగ్గ సేవలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. దళిత సమాజ నాయకుడి యాజమాన్యంలోని సంస్థలపై దాడి వెనుక కులతత్వ రాజకీయ శక్తుల కుట్ర ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నల్లి కృష్ణప్ప మాట్లాడుతూ కష్టపడి నిర్మించిన ఈ విద్యాసంస్థలపై దాడి వ్యవస్థాపకులకు అవమానం. దశాబ్దాలుగా ఎటువంటి మచ్చ లేకుండా సంస్థలు సంపాదించిన అపారమైన ఖ్యాతికి ఇది అగౌరవం. డాక్టర్ అంబేద్కర్ కోరుకున్న విద్యా అభివృద్ధి విలువకు ఇది అవమానం. అటువంటి సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడి ఖండించదగినదని అన్నారు. మొదటి నుండి దేశాన్ని పాలించాల్సిన వర్గాలను తొక్కిపెట్టే కుట్రలో భాగంగా, సంఘాల నాయకత్వాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. దయగల రాజకీయ నాయకుడు డాక్టర్ జి. పరమేశ్వర్‌ను కూడా పడగొట్టడానికి కుట్ర పన్నినట్లు స్పష్టంగా ఉంది. దళిత సమాజం ఈ కుట్రను సహించదు. నిరసనలో, దళిత నాయకులు హెబ్బల్ వెంకటేష్, మరియప్ప, వెంకటరమణప్ప, అరుణ్, లయన్ బాలకృష్ణ శంకర్, రామలింగయ్య మరియు అనేక మంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో అంబాలలో పాడి గేదె మృతి

కన్నీరు మున్నీరవుతున్న రైతు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**





కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో శుక్రవారం ఈదురు గాలులతో కురిసిన భారివర్షానికి అంబాల నుండి నేరెళ్లకు వెళ్లేదారిలో గోల్కొండ సమ్మక్క సంబందించిన సూడి పాడి గేదె చనిపోయింది. స్థానికుల వివరాల ప్రకారం పొలాలలో కరంట్ వైరు తెగి పడడంతో ప్రమాదవశాత్తు సూడి పాడి గేదె(హర్యానా ప్యూర్ ముద్ర దీని ధర దాదాపుగా రూ. 80వేల నుండి ఒక లక్ష్య వరకు)కి తగిలి మృతి చెందింది. ఈ సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే, నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి రైతుకు న్యాయం చేయాలనీ రైతు కోరారు.

# ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యకర జీవనం కలిగి ఉండాలి

కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యకర జీవనం కలిగి ఉండాలి అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ 31 సాయంత్రం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సమావేశం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అద్యక్షతన జరుగగా అందు లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, నిబద్ధత, సమయపాలన, పని పట్ల అంకితభావం ఉద్యోగి ని ఉన్నతంగా చూస్తాయి అన్నారు, ప్రతి ఉద్యోగి వీరిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమం లో బోధనా, బోధనేతర సిబ్బంది అయన సేవలను అబినందించారు, ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం తరపున శాలువా, జ్ఞాపిక, బోకే, ప్రశంసా పత్రం అందచేసారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు సంయోజకులుగా వ్యవహరించారు.

# చరిత్ర విభాగంలో డాక్టరేట్ సాధించిన బి. సరస్వతి

నిజాం కాలపు చరిత్రపై పరిశోధన కొనసాగించడం విశేషం

చరిత్ర పుటలను చవిచూసి క్షేత్రస్థాయి పరిశోధన కొనసాగించారు

డాక్టర్ బి. సరస్వతిని అభినందించిన విభాగ ఆచార్యులు

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**



కేయూ చరిత్రలో కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నుండి మరో ఘనత నమోదయింది.కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర, పర్యాటక విభాగం, బి. సరస్వతి, ప్రవీణ్ కుమార్ మదరి భార్య, తన పరిశోధనా గ్రంథం "నిజాం కాలంలో చారిత్రక స్మారకాలు: పర్యాటక అభివృద్ధి కోసం ఒక కేస్ స్టడీ" కోసం పిహెచ్‌డి పట్టా పొందారు . ఈ పరిశోధన చరిత్ర విభాగంలో ప్రముఖ ఆచార్యులు డాక్టర్ పి. సదానందం మార్గదర్శనంలో జరిగింది.శ సరస్వతి గ్రంథం, తెలంగాణలోని నిజాం కాలం నాటి స్మారకాల చారిత్రక సాంస్కృతిక ప్రాముఖ్యతను, పర్యాటక అభివృద్ధి కోసం వాటి సామర్థ్యంపై దృష్టి సారిస్తూ అన్వేషిస్తుంది. చౌమహల్లా పాలస్, ఫలుక్నామా పాలస్, హై కోర్ట్ ఆస్మానియా హాస్పిటల్ వంటి ముఖ్యమైన స్థలాలను హైలైట్ చేస్తూ, ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి వాటి నిర్మాణ వైభవం, చారిత్రక ప్రాముఖ్యతను ఆమె పరిశోధన ఒడిసి పట్టింది.చరిత్ర విభాగం, డాక్టర్ బి. సరస్వతి అద్భుత విజయాన్ని అభినందిస్తూ, తెలంగాణ హెరిటేజ్ అధ్యయనానికి ఆమె చేసిన కృషిని గుర్తిస్తోంది. పరిశోధన ప్రక్రియ అంతటిలో మార్గదర్శనం, సహకారం అందించిన డాక్టర్ పి. సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు.డాక్టరేట్ పట్టా సాధించిన బి సరస్వతిని చరిత్ర విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం. ఆచార్యులు సోషల్ సైన్స్ డీన్ కేయూ ప్రిన్సిపల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్ ప్రత్యేకించి అభినందించారు. చరిత్ర విభాగ బోధన బోధనేతర పరిశోధక విద్యార్థులు డాక్టరేట్ పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# పొలిటికల్ సైన్స్ విభాగంలో తాళ్లపెల్లి నరేష్ గౌడ్‌కు డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధకుడు తాళ్లపెల్లి నరేష్ గౌడ్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. స్టేట్ అండ్ రూరల్ డెవలప్మెంట్ - ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం పై విభాగ ఆచార్య ప్రొఫెసర్ పోరిక సమ్మూలాల్ పర్యవేక్షణలో పూర్తి చేసారు. షాపల్లి గ్రామం, జఫర్ గడ్ మండలం, జనగామ జిల్లాకు చెందిన డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్ పరిశోధక విద్యార్థుల అధ్యక్షునిగా, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు సమర్పించడం జరిగింది. తల్లి తండ్రులు తాళ్ళపెల్లి సుశీల - స్వామి నిరుపేద కల్లుగీసే కుటుంబంలో జన్మించిన నరేష్ ఆర్థికంగా ఎన్నో సమస్యలను అధికమించి వ్యవసాయ కూలీగా పనిచేస్తూ చదువుకోవడం జరిగింది.తన చెల్లెలు హేమలత సహకారంతో పై చదువులు చదవడం జరిగింది, అదే విధంగా గతంలో రూరల్ డెవలప్మెంట్ ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే పుస్తకాన్ని ప్రచురించడం జరిగింది, నేషనల్ ఒబిసి ఫెలోషిప్ కు ఎంపిక కావడం జరిగింది, ఈ సందర్భంగా తాళ్లపెల్లి నరేష్ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి

డాక్టర్ కన్నబాబు ప్రధాన శాస్త్రవేత్త, తృణధాన్యాల పరిశోధన కేంద్రం హైదరాబాద్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పివి నరసింహ రావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయ పరిధిలోని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం పర్వతగిరి మండలంలోని గుగ్గిలోత్ తండాలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్నబాబు, తృణ ధాన్యాల పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. మార్కెట్లో ఆహార కొరతను తీర్చేందుకు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితం అవుతుంది. మితిమీరిన రసాయనక ఎరువులు పురుగుల మందుల వినియోగం వల్ల భూసారం కోల్పోవడంతో పాటు పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు చనిపోతున్నాయి. తెగుళ్ల ఉధృతి కూడా పెరుగుతుంది. పకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి తో పకృతి సిద్ధంగా దొరికే వాటితో చేయడం వల్ల ఖర్చు తగ్గి రైతుల నికర ఆదాయాన్ని పెంచవచ్చు. పకృతి వ్యవసాయం ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే వాటితో తయారు చేసే జీవామృతం, ఇతర కషాయాలను వాడడం వల్ల మొక్కల పెరుగుదలకు ఎక్కువగా ఉపయోగపడే సేంద్రీయ కర్బనం పెంచడంతోపాటు ఎటువంటి కలుషితం లేకుండా పర్యావరణ పరిరక్షణగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పంటల శాస్త్రవేత్త నిర్మల, కేవికే శాస్త్రవేత్త సౌమ్య , హర్ష, స్థానిక మండల వ్యవసాయాధికారి ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## అసోంలో భారీవర్షాలకు విరిగిపడ్డ కొండచరియలు

**గౌహతి,మే31(జై భీమ్ న్యూస్):**

అసోంలోని పలు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో కామ్రూప్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పిల్లలతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది. వరదలు కామ్రూప్, కామ్రూప్ (మెట్రో), కాచర్ మూడు జిల్లాలను ప్రభావితం చేశాయని, ఐదు రెవెన్యూ సర్కిళ్లపై, 10,150 మందికి పైగా ప్రజలను ప్రభావితం చేశాయని పేర్కొంది. గౌహతిలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షపాతం కారణంగా గౌహతిలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, స్థానికంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఆ౼ూఉఃఅ హెచ్చరించింది.

## ఆపరేషన్ సిందూర్‌పై కువ్యాఖ్యలు

పుణె,మే31(జై భీమ్ న్యూస్): పహల్గామ్ ఉగ్రదాడి తరవాత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. భారత ఆర్మీ చేపట్టిన ' ఆపరేషన్ సిందూర్'పై దేశ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, కొంతమంది మాత్రం అనవసరంగా నోరు పారేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడారు. పుణెకు చెందిన శర్మిష్ట పనోలి అనే లా స్టూడెంట్ కూడా ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడింది. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని రోజుల క్రితం ఓ పోస్టు పెట్టింది. ఓ మతాన్ని టార్గెట్ చేస్తూ కామెంట్లు చేసింది. ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీంతో తీవ్ర దుమారం చెలరేగింది. నెటిజన్లు ఆమెపై ఫైర్ అయ్యారు. తాను తప్పు చేశానని గుర్తించిన శర్మిష్ట వీడియోను వెంటనే డిలీట్ చేసింది. తన ఎక్స్ ఖాతాలో ఓ క్షమాపణ పోస్టు పెట్టింది. ' నాకు ఎవర్నీ బాధ పెట్టాలన్న ఉద్దేశ్యం లేదని పేర్కొంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం






**నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం**
**ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం**
**భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ**

**భోపాల్,మే31(జై భీమ్ న్యూస్):**

పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్‌ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

## కాళేశ్వరంపై అబద్దాలు కట్టిపెట్టండి

**రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి**
**మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు**



**సిద్దిపేట,మే31(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు- ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు-న్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఐపిఎస్ అధికారి పిఎస్సార్‌కు అస్వస్థత

**ఆస్పత్రిలో చికిత్స**

**విజయవాడ,మే31(జై భీమ్ న్యూస్) :**

ఏపీపీఎస్సీలో అవకతవకల కేసులో అరెస్టు అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అస్వస్థతతకు గురైనట్లు తెలిసింది. జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ గా ఉన్న సీఎస్సార్‌కు ఉదయం బిపీ హెచ్చు తగ్గులు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎకో తీయించడంతో గుండె సంబంధిత ఇబ్బంది ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. గుండె జబ్బులకు సంబంధించి స్పెషల్ వార్డులో పీఎస్సార్ ఆంజనేయులును ఉంచారు. ప్రస్తుతం వైద్య సేవలు కొనసాగిస్తున్నారు.కాగా.. గ్రూప్-1 మెయిన్స్ జవాబపత్రాల మూల్యాంకన కుంభకోణం కేసు విచారణలో ఆశ్చర్యకరమైన వాస్తవాలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఆర్ఐలో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులును ఏ1గా, క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ ఎ2గా చేర్చారు. ఇటీవలకస్టడీకి తీసుకుని విచారించారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలను పొందిన క్యామ్‌సైన్ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు- పోలీసుల విచారణలో ప్రాథమికంగా రుజువైంది. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం విషయంలో పీఎస్సార్ ఆంజనేయులు చెప్పినట్లే నడుచుకున్నానని, నిబంధనలకు విరుద్ధంగా చేయకూడదని చెప్పినా ఆయన వినలేదని ఏపీపీఎస్సీ కాన్ఫిడెన్షియల్ విభాగం సహాయ కార్యదర్శి వెంకట సుబ్బయ్య ఇప్పటికే విచారణలో వెల్లడించారు.

## ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ స్పందించరా: జైరామ్

**న్యూఢిల్లీ,మే31(జై భీమ్ న్యూస్) :**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను తానే తగ్గించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అసహనం వ్యక్తం చేసింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తానే తగ్గించానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. గడిచిన 21 రోజుల్లో 11 సార్లు ఆ మాట చెప్పారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ చెప్పారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఘర్షణలు తగ్గించడానికి తాము జోక్యం చేసుకున్నామని, వాణిజ్యాన్ని ఒక సాధనంగా వాడామని ట్రంప్ చెప్పుకుంటున్నారని తెలిపారు. చివరికి కోర్టులోనూ అదే వాదన చేశారని, అయినా ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్రమోడీ పూర్తిగా మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ ఎందుకు నోరుమెదపడం లేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## చార్‌ధామ్ యాత్రకు భారీగా భక్తుల రాక

**గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తుల సందర్శన**

**డెహ్రాడూన్,మే31(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాఖండ్ ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. చార్‌ధామ్, దేశవ్యాప్తంగానే కాకుండా విదేశీ భక్తులు ఏటా ఎంతో ఆసక్తిగా తరలివస్తుంటారు. ఈ యాత్రను హిందువులు ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తుంటారు. జీవితంలో ఒక్కసారైనా చార్‌ధామ్ యాత్ర చేయాలనుకుంటారు. ఈ సీజన్‌లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్రకు రద్దీ పెరిగింది. మే 2న ఆలయ తలుపులు తెరుచుకున్నప్పటి నుంచి ఇంతవరకూ 6.5 లక్షల మంది కేదార్‌నాథ్‌ను దర్శించారు. గంగోత్రి, యమునోత్రి ధామ్‌లు అక్షయ తృతీయ పవిత్రదినాన తెరుకుకోవడంతో చార్‌ధామ్ యాత్ర అధికారికంగా ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కేదార్‌నాథ్ ధామ్ మే 2న, బద్రీనాథ్ ధామ్ మే 4న తెరుచుకున్నాయి. ఈ ఆలయాలు ప్రతి సంవత్సరం ఆరు నెలలే తెరిచి ఉంటాయి. శీతాకాలం అక్టోబర్-నవంబర్‌లో మూతపడి ఏప్రిల్-మే÷-లో తెరుస్తుంటారు. హిందువులు అత్యంత పవిత్రమైన యాత్రల్లో ఒకటిగా చార్‌ధామ్ యాత్రను హిందువులు భావిస్తుంటారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాధ్‌ను చుట్టిరావడాన్ని చార్‌ధామ్ యాత్ర అంటారు. క్లాక్‌వైజ్‌లో యాత్ర సాగిస్తుంటారు. యమునోత్రితో మొదలై ఆ తర్వాత గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్‌తో యాత్ర ముగుస్తుంది. ఏప్రిల్-మే, అక్టోబర్-నవంబర్ మధ్య భక్తులు ఈ యాత్రలను చేపడుతుంటారు.

## గిరిజనాభివృద్ధికి పెద్దపీట

**భద్రాద్రి కొత్తగూడెం,మే31(జై భీమ్ న్యూస్):**

గిరిజన వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడా ఆశ్రమ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ...ఇందిరాగాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధికి సుమారు 25 లక్షల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు.ఆ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. భూ భారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి మళ్లీ గిరిజనులకు స్వాధీనం చేస్తామని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కాంగ్రెస్ కొత్త విధానాలతో పథకాలను ప్రవేశ పెడుతున్నదని పేర్కొన్నారు. ప్రజల, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇచ్చిన హామీ మేరకు ధరణి స్థానంలో భూ భారతిని అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, పినపాక, అశ్వారావుపేట, డోర్నకల్ ఎంఎల్‌ఎలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్దేశ్యపూర్వకంగానే వంశీని జైలులో పెట్టారు

**ఆరోగ్యం క్షీణించేలా చేస్తున్న తీరు దారుణం**
**ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది: పేర్ని**

**మచిలీపట్నం,మే31(జై భీమ్ న్యూస్):**

గడిచిన 115 రోజులుగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఉద్దేశ్యపూర్వకంగా జైలులో ఉంచారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఎలాగైనా ఆయన్ని ఇబ్బందులు పెట్టాలని కక్షయ సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. కృష్ణా జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఒక కేసులో బెయిలు వస్తుందంటే మరో కొత్త కేసు నమోదు చేస్తున్నారన్నారు.. కేసు మీద కేసు అంటూ తప్పుడు కేసులు పెడుతున్నారని.. వంశీ విషయంలో దేవుడు ఉన్నాడు.. న్యాయస్థానాల్లో అంతిమంగా న్యాయం గెలుస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. చివరికి కూటమి ప్రభుత్వం దిగజారి మానవత్వం కూడా మరచి ఆరోగ్యాన్ని క్షీణింప జేయాలని దుర్బుద్ధితో ఇంత తతంగం నడుపుతున్నారని విమర్శించారు.. గతంలో చంద్రబాబు జైలుకు వెళ్లగానే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.. అచ్చెన్నాయుడు పైల్స్ వస్తాయి.. వంశీ విషయంలో మాత్రం కోర్టుల నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సి వచ్చిందని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.. ఏదో రకంగా బలి చేయాలని కస్టడీల మీద కస్టడీలకు తీసుకుంటు-న్నారన్నారు.. ఆయన పరిస్థితి విషమించి కింద పడిపోయినా ఆరోగ్యం బాగానే ఉందని అని సర్టిఫికెట్ తీసుకుంటు-న్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. 'అచ్చెన్నాయుడు మాత్రం పైల్స్ కోసం రమేష్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు.. చంద్రబాబు బాగాలేదని బెయిల్ తెచ్చుకుని బయటకు వచ్చి ఒక్కరోజు కూడా ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోలేదు.. బయటకు వచ్చాక రాజకీయాలు మానలేదు.. చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు యముడి పాత్రలో ఉంటే సతీ సావిత్రి పాత్రలో వంశీ భార్య పోరాటం చేస్తుంది.. ఈ తప్పుడు కేసుల్లో మహా అయితే ఇంకొక పది రోజులు జైలులో పెట్టగలరు.. వంశీ బయటకు వస్తాడు.. గన్నవరం నుంచే తన పోరాటాన్ని చేస్తాడు.. గన్నవరం వచ్చి కార్యకర్తలకు ధైర్యం చెప్పాలని వచ్చాం.. ఇక్కడి కార్యకర్తలు మాత్రం వంశీ అండగా ఉండే పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది.. అరచేతిలో వైకుంఠం చూపించిన చంద్రబాబు ప్రజలను దగా చేశారు.. నాడు ఎన్టీఆర్ కు ఎలా వెన్నుపోటు- పొడిచారో మోసపు హామీలతో ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారు.. ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చిండా రాజకీయాలు చేస్తున్నారు.. ఇలాంటి పాలకులను ఎన్నుకోవటం రాష్ట్ర ప్రజల దురదృష్టం.. గన్నవరం లోనే మిన్నగా వెన్నుపోటు- కార్యక్రమం చేస్తాం.. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చినవి మొత్తం తప్పుడు రిపోర్టులు అని అర్థమైంది..' అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.ధర్మంగా వైద్యం చేయాల్సిన వైద్యులు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. హైకోర్టు న్యాయస్థానం వల్లే ఆయన ప్రాణాలతో బయటకు రాగలిగే పరిస్థితి.. 5న ఆయుష్ ఆస్పత్రి న్యాయస్థానానికి హెల్త్ బులెటిన్ ఇస్తుందన్నారు.. వంశీని కుట్రలు, కుతంత్రాలతో తుదముట్టించేందుకు చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.. వంశీనే గన్నవరం ఇంచార్జ్ గా ఉంటారని.. లోకేష్ మీ రెడ్ బుక్ మడిచి ఎక్కడైనా పెట్టు-కోవాలన్నారు.. మీకు చేతనైన పని చేసుకో.. ఇంతకన్నా మమ్మల్ని ఏం చేస్తామని చెప్పారు.. వైసీపీ నేతల్ని జైలులో పెట్టించి మీరు సాధించేది ఏదీ లేదని.. కనీసం వైసీపీ కార్యకర్తల కళ్ళల్లో భయం చూడగలిగారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక తిరుమల వెంకన్న సహా అందరికీ కష్టాలు మొదలయ్యాయని.. ఏపీలో దేవుడి ఆస్తులు వల్ల పార్టీ నేతలకు పప్పుబెల్లాల్లా పంచుతున్నారన్నారు.. 10 తరగతి మూల్యాంకనం ఆ శాఖ మంత్రి పనితీరుకు నిదర్శనమని.. ఆయన చేతకాని తనం వల్ల ముక్కు పచ్చలారని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

### టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

హైదరాబాద్: గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం జరిగింది.ఓ టిప్పర్ అదుపుతప్పి బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న యువకుడు మరణించగా.. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని దుర్గ కిరణ్ (25)గా పోలీసులు గుర్తించారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కెసిఆర్ మోడల్ అభివృద్దే కావాలి

**కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి**
**కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాటు: వేముల**

**నిజామాబాద్,మే31(జై భీమ్ న్యూస్):**

కెసిఆర్హయాంలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడం కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు.



# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం



**సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం**
**దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలోనే పెన్షన్లు**
**జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు**
**గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు**
**కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు**

**కోనసీమ,మే 31(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండంలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు. టీ-టీ-డీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. -టె-క్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.



# నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

**శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్**

**తిరుపతి,మే 31(జై భీమ్ న్యూస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు.ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు- తెలుస్తోంది.

# గుదిబండ పథకాలకు పాతరేయాలి

**ఆర్థిక భారం తగ్గించుకుంటే మంచిది**

**హైదరాబాద్,మే31(జై భీమ్ న్యూస్):**


ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. వాటిని అమలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విపక్షఆలు ఆరు గ్యారెంటీలపై నిలదీస్తున్నాయి. అయినా అవి సానుకూలమైతేనే ముందుకు సాగాలి. ముఖ్యంఆ ఆర్టీసికి గుదిబండా మారిన ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని కేవలం పేదలకు మాత్రమే పరిమితం చేయాలి. మిగతా వారికి అర్థను బట్టి డబ్బులతో కూడా పాస్‌లు అందచేయాలి. దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ విషయంలో ఎంతటి కష్టమైనా నిర్దయగా వ్యవహరించాలి. రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రేషన్ కార్డుదారుల్లో సగం మంది అనర్హులు ఉన్నారు. వారిని గుర్తించి ఏరిపారేయాలి. అలాగే రూపాయికే కిలో బియ్యాన్ని సమీక్షించాలి. కనీసం పదిరూపాయలకు కిలో బియ్యం అందించడం ద్వారా ఆర్థిక భారాన్ని తప్పించుకోవచ్చు. దుబారాను అరికట్టవచ్చు. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగా మారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాను చేశారు. వీటి సంఖ్యను కుదించాలి. మరీ జిల్లాల సంఖ్యపెరగడంతో కలెక్టర్ల ప్రాధాన్యత తగ్గింది. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్దతి ప్రకారం జరగలేదు.ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై మరింతగా తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి.

# మే 31న నో స్మోకింగ్ డే

**యువత స్మోకింగ్‌కు దూరం కావాలి**

**విజయవాడ,మే31(జై భీమ్ న్యూస్):**

ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు.పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు

**గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం**
**నంది అవార్డులను కూడా ఏపి పునరుద్ధరించాలి**
**నటుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి**



ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

**రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్**

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమింట్ కోసం అతని ఫ్రెండ్‌తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.





# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

**ఫొటోలను చూసి కామెంట్స్**

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

**తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక**

మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

